www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

గురువారం

29 మే 2025



**విలేఖరులు కావలెను**

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

**సెల్ : 9494 009 003**



# తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

## సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



- కష్టపడి చదివితేనే ఎంచుకున్న రంగాల్లో రాణిస్తారు
- ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చాం
- దళితులు, గిరిజనులు, బీసీలు ఆత్మన్యూనతను వీడాలి

కలంజ్యోతి, హైదరాబాద్ : జీవితంలో తొలి మెట్టు ఎక్కబోతున్న విద్యార్థినీ విద్యార్థులంతా కష్టపడి చదువుకుని భవిష్యత్ లో మరింతగా రాణించి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చదువుకోవడం ద్వారా కుటుంబానికే కాకుండా, సొంత ఊరికి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తేవొచ్చని ఉద్బోధించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఇమిడి ఉందని వ్యాఖ్యానించారు. కష్టపడి చదివితేనే వారు ఎంచుకున్న రంగాల్లో రాణిస్తారని చెప్పారు. హైదరాబాద్ లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలోని ఎస్సీ గురుకులాల నుంచి ఐఐటీ, ఎన్ఐటీల్లాంటి ప్రఖ్యాత సంస్థల ప్రవేశాలతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు అవార్డుల బహూకరణ, ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకులాలకు బుధవారం సీఎం ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలితులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది తమ ప్రభుత్వమేనని సీఎం స్పష్టం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. కానీ చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదని చదువు మాత్రమేనన్నారు. సమాజంలోని అసమానతలు, రుగ్మతలను తొలగించి సమసమాజాన్ని నిర్మించేందుకు పాటుపడిన వారు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలుగు యూనివర్సిటీకి తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప రెడ్డి పేరును, మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట నామకరణం చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.



# సర్వేయర్ల పాత్ర కీలకం

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** భూ సర్వేల నిర్వహణలో సర్వేయర్ల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు సర్వే కిట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి భూ సమస్యలను సర్వేయర్లు పరిష్కరించాలన్నారు. శిక్షణ కాలంలో అధికారుల నుంచి అన్ని విషయాలను సమగ్రంగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 113 మంది లైసెన్స్డ సర్వేయర్లకు 50 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, లైసెన్స్ సర్వేయర్లు, అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

## నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ ఎన్టీఆర్ సర్కిల్, భాగ్యనగర్, ఎల్లమ్మబండ, పలు కాలనీలలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మన్ అరేఖపూడి గాంధీతో, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి స్వర్గీయ నందమూరి తారక రా మారావు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత నేత అని అన్నారు. తన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని, ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి, విలక్షణ నటుడిగా, రాజకీయ నాయకు డిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీఆర్అన్నిరంగాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పవన్ కుమార్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, తదితర డివిజన్ల సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


# జూన్ 3 నుంచి సప్లమెంటరీ పరీక్షలు

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలో జూన్ 3వ తేదీ నుండి ఎస్ఎస్ సి. అడ్వాన్స్డ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3, 4, 5, 6, 11, 12, 13 తేదీలలో ఉదయం 9.3 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, 3వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం, 12.50వరకు, 9, 10 తేదీలలో ఉదయం 9.30 నుండి 11 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బంది నియామకం, పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులు నడపడం, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.



# అనుమతి అక్కర్లేదు.. ఆమ్యామ్యాలిస్తే చాలు!

- అపురూప కాలనీలో అక్రమ షెడ్ ల నిర్మాణం!:
- భారీ షెడ్ లకు భారీగా ముడుపులు!
- ప్రజావాణి పిర్యాదులపై చర్యలు శూన్యం!:
- అధికారుల పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు!
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు




**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** అక్రమాలకు పాల్పడే కొందరు అవినీతి అధికారులు,సిబ్బందిపై ఇటీవల ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నా కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి జాడ్యానికి అడ్డుకట్ట వేయడం ఎవరి తరం కావడం లేదు! అవినీతికి అలవాటు పడ్డ కొందరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తిలాపాపం తలా పిడికెడు అన్నచందంగా అందినకాడికి దండుకుంటున్నారు! తద్వారా ప్రభుత్వ లక్ష్యం నీరుగారటమే కాకుండా అధికారుల పనితీరుతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వా నికి అపవాదు తీసుకొచ్చేలా వుంది!కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ఓ వైపు అక్రమ నిర్మాణాలకు అండగా వుంటూ మరో వైపు ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ప్రధానంగా సుభాష్ నగర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు, సిబ్బంది చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు.

**భారీ షెడ్ లకు భారీగా ముడుపులు!:** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ లో కొందరు నిర్మాణదారులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిరాటంకంగా భారీ షెడ్ ల నిర్మాణం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.ఈ అక్రమ షెడ్ ల నిర్మాణాలకు గాను కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు, ఈ ప్రాంతంలో పని చేసే సిబ్బందికి పెద్ద మొత్తం లో ముడుపులు అందాయని,అందుకే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు!

**అంతా ఆయన కనుసన్నల్లో!:**
కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న ఓ అధికారి తమ పరిధిలో జరిగే ప్రతి అక్రమ నిర్మాణానికి అండగా వుంటున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పిర్యాదు చేసినా, ప్రజావాణిలో వినతులు ఇచ్చినా సదరు నిర్మాణదారులతో ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం నామమాత్రంగా ఒక్క నోటీసు ఇచ్చి నిర్మాణ పనులు వేగంగా చేసుకోవాలని వారికి ఉచిత సలహాలు ఇస్తున్నారని వినికిడి. అధికారి అక్రమర్జన తంతంగం తెలియని స్థానికులు ఇచ్చే పిర్యాదులు, వినతి పత్రాలు చెత్త డబ్బాలకే పరిమితం అవుతున్నాయి కానీ ఏ ఒక్క అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అపురూప కాలనీలో చేపడుతున్న అక్రమ షెడ్ లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పేదల జీవితాల్లో మార్పు తేవడమే లక్ష్యం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** తెలంగాణలోని నిరు పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. పేదరికం నుంచి వచ్చిన తనకు పేదలతో పేగు బంధం ఉందన్నారు. బహు రూపాల్లో ఉన్న పేదరికాన్ని రూపుమాపే దిశలో తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని రైతు వేదికలో ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు కడుదురు హైమ అధ్యక్షతన జరిగిన 16వ మహాజనసభ సమావేశానికి ఎమ్మెల్యే దొంతీ మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2024 55 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చార్టెడ్ అకౌంటెంట్ నివేదికను జనరల్ సెక్రటరీ గోపి మమత చదివి వినిపించగా సభ్యులందరికీ ఏకగ్రీవంగా తీర్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి మహిళ సంఘంలో ఉండి ఆదాయ అభివృద్ధి కోసం జీవనోపాధిని సృష్టించుకోడానికి బ్యాంకుల నుండి విరివిరిగా రుణాలు పొందాలన్నారు. రుణాలు అడిగిన వెంటనే బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని, తిరిగి రుణం చెల్లించడంలో చెన్నారావుపేట ఆశాజ్యోతి మండల సమైక్య నంబర్ స్థానంలో ఉన్నదన్నారు. సాంప్రదాయ పిండివంటల నుండి రోజువారి వినియోగించుకునే వివిధ రకాల ఆహార వస్తువులను తయారు చేసుకొని పల్లెల నుండి పట్టణాలకు ఎగుమతులు చేసే విధంగా మహిళా సంఘాల సభ్యులు పరిణతి చెందినప్పుడే రాష్ట్ర దేశ ఆర్థిక ప్రగతిలో అద్భుత జరుగుతాయని అన్నారు. అత్యంత పేద కుటుంబాలను గుర్తించి వారిని పేదరికం నుంచి బయటకి తెచ్చేలా బ్రాక్ పని చెయ్యనుందని మూడేళ్ల కాలం పాటు ఆయా కుటుంబాలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం మొదలు మెరుగైన జీవన ఉపాధి కల్పించేదాకా అన్ని విధాలుగా బ్రాక్ సహాయ సహకారాలు అందించనుందన్నారు. దానికి సంబంధించిన వీధి విధానాలపై కీలక సూచనలు చేశారు. పేదరిక నిర్మూలన వీధి విధానాలు మండలంలో రాచిస్తే సరిపోదని .. క్షేత్రస్థాయిలో ప్రజలు ఆశిస్తున్న దానికి అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సమాజంలో ఇంక అసమానతలు పెరగడం, పేదరికం ఉండడం బాధాకరమన్నారు. ఆర్థికంగా రంగంలో రాష్ట్రంలో దూసుకుపోతున్న నిరుపేదలకు అట్టడుగు వర్గా ప్రజలు కనీస అవసరాలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తులు చేశారు. మారిన అవసరాల సామాన్యులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బహు రూపాల్లో ఉన్న పేదరికం అంతమొందించేందుకు తమ ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ప్రభుత్వం, ప్రజా సంఘాలు, సేవా సంస్థలు అంకితభావంతో పనిచేస్తే పేదరికం అనేది ఉండదని అన్నారు. పేదలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి సుస్థిరమైన జీవన ఉపాధి కల్పించే దిశలో తమ ప్రభుత్వానికి చేయూతనియాలని కోరారు.



# కొర్రమీను సాగుకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా మత్స్య శాఖ అధికారి అవినాష్



**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలోని మత్స్య పరిశ్రమలో పని చేస్తున్న అర్హులైన వారి నుండి కొర్రమీను సాగు చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులు / మత్స్యకారులు, మత్స్య రైతులు/ హోల్ సేల్ / రిటైల్ చేపల విక్రయదారులు / చేప పిల్లలు ఉత్పత్తి చేయువారిలో ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాను ముర్రెల్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు గుర్తించడం జరిగిందని, ఇప్పటికే జిల్లాలో కొర్రమీను సాగు చేస్తున్న / చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా సాధారణ 40 శాతం, ఎస్.సి. / ఎస్.టి. / మహిళ క్యాటగిరి 60 శాతం రాయితీపై 3 హచరి యూనిట్లు, 10 హెక్టార్లు చేపల పెంపకం చెరువులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర సమాచారం కొరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ 8లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని బల్వంతపూర్ గ్రామనికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 2012 13 సం.రంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మదుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్య బోధనలు నేర్పిన గురువులతో ఆనందంగా గడిపారు.చాల సంవ త్సరాల తర్వాత కలిసినందుకు విద్యార్థులు సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం గురువులకు శాలువాలతో సత్కరించారు.

# పార్టీకి అండగా నిలిచిన వారికి పదవులు ఇవ్వాలి

## మడుగుల సంపత్ కుమార్



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా ని లిచి, ప్రభుత్వ ఒత్తిళ్లను తట్టుకుని పార్టీకి అంకితంగా పనిచేసిన కార్య కర్తలకు ఇప్పటి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పదవులు, టికెట్లు కేటాయించి గౌరవించాలని మండల కాంగ్రెస్ కార్యదర్శి మడుగుల సంపత్ కుమా ర్ అన్నారు. సభ్యత్వ నమోదు, ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమాలలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2017 నుండి నిస్వార్థంగా పనిచేస్తున్న వారిని గుర్తించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని కొప్పూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వెంకట్ రెడ్డి పంటల మార్పిడి, యూరియా వినియోగం, రసాయన ఎరువుల మోతాదులు, సస్యరక్షణ పద్ధతులు తదితర అంశాలపై వివరించారు. జీవశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. మానస రెడ్డి జీవన ఎరువులు, అజోల్ల పెంపకం వంటి అంశాలపై మాట్లాడారు. కిసోలైట్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామ రైతులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

దళితులకు దక్కిన

అరుదైన గౌరవం



వనమైన.. జనమైన
అలుపెరుగని
పోరాటమే
ఘనమని నమ్మి
నినదించిన రణపో
రుకు
మాదిగ రణ
పోరుకు
మూడు దశాబ్దాల ..
న్యాయ పోరాట
పటిమను సలిపి,
బలుగు బలహీన వర్గాల
అభ్యున్నతికై రాజకీయపక్షాలపై
అలుపెరుగని దీక్షలతో
మునుముందుకు సాగి
సత్ఫలితాలను సాధించిన
సామాజిక ఉద్యమకారుడు, రణధీరుడు,
దళిత దళపతి,
మాన్యశ్రీ మంద కృష్ణన్నకు
దక్కిన అత్యున్నత గౌరవం
భారత రాష్ట్రపతి చేతుల మీదుగా
అందుకున్న పద్మశ్రీ పురస్కారం.
ఈ సందర్భంగా వారికి
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు



దళిత రత్న
కొమ్ముల ఏసోబు




# పంట మార్పిడితో మేలు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో అధికారులు



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం రాంపూర్ గ్రామములో నిర్వహించారు. సందర్భంగా డా. ఈ. రజినీకాంత్, అగ్రోనోమి శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి, చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను, పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని అంశాల మీద వివరించారు. డాక్టర్ ఎన్ సాయి నాథ్, మృత్తిక శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల మాట్లాడుతూ రైతులకు యూరియా, ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ రైతులు వరి కాల్చకుండా నేలలో కాలియదున్నాలని, పంట అవశేషల యజమాన్యం, చీడ పీడల నివారణ కు వేసవిలో లోతు దుక్కులు దున్నలని సూచించారు వేసవి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజ్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, మల్యాల్ పశువులలో రోగ నిరోధక పెంచడానికి చేపట్ట వలసినా జాగ్రత్తలు, ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. ఎన్. కారుణ్య కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని అవగాహన కల్పించారు. లోహియా కంపెనీ ప్రతినిధి ఎన్ అనిల్ కుమార్ ఆయిల్ ఫామ్ పంట గురించి, ప్రభుత్వ రాయితీ గూర్చి వివరించడం జరిగింది. ఉదయ సాయి కిరణ్, పొలస వ్యవసాయ కళాశాల విద్యార్థి విత్తన శుద్ధి ప్రాముఖ్యత, లాభాలు మరియు వివిధ పంటల్లో విత్తన శుద్ధి చేసుకునే విధానాలు, విత్తన శుద్ధికి పంటల వారిగా వాడవలసిన మందులు వాటి మోతాదుల గురించి వివరించారు. ఆ తర్వాత హాజరైన రైతుల చే పి జె పి ఏ యు యూట్యూబ్ ఛానల్ సబ్స్క్రిప్షన్ చేయించడం జరిగింది. చివరగా సంఘ ఆవరణలో ఉసిరి చెట్లు నాటి కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కే. శ్రీనివాస్, ఎంపిటిసి మాజీ, కే.భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం. తిరుపతిరెడ్డి, మోహన్ రెడ్డి, ఎన్. తిరుపతిరెడ్డి, ఇతర రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

### సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో గల సోఫా కాలనీ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాలనీ వాసులతో, జీహెచ్ఎంపీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుం టూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పను లను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. అదేవి ధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా మన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు రాజు నాయక్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుమన్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణ, హీరియనాయక్, కలియనాయక్, శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సోఫా కాలనీ వాసులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐపీఎల్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో టాస్క్ ఫోర్స్ అధికారులు ఫామ్ హౌస్ పై దాడి చేశారు. ఈ క్రమంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా 9 మంది వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ సమీపంలో మల్కాపూర్ శివారులో ఉన్న వీఎస్ఆర్ ఫామ్ హౌస్ లో ఐపీఎల్ బెట్టింగ్ ఆన్లైన్లో డబ్బులు పెట్టి ఆడుతున్నారని సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ శ్రీధర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఫామ్ హౌస్ లో 9 మంది ఐపీఎల్ మ్యాచ్ చూస్తున్నారని, పోలీస్ సిబ్బందిని చూడగా తప్పించుకోవడానికి ప్రయత్నించారు. వారందరినీ పట్టుకొని విచారించగా జరిగే మ్యాచ్ పంజాబ్ -ముంబాయిపై డబ్బులు పెట్టి ఆన్లైన్లో లింక్ పై ఆడుతున్నామని వివరించారు. దీంతో 9మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న కార్ల వివరాలు, వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ లు, స్మార్ట్ టీవీ, వారి వద్ద ఉన్న 5590 నగదు డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి సంగమేశ్వర్, మియాపూర్ మస్పల్ రాజు, జేఎన్టీయూ (హైదరాబాద్), రేగోడు మణికంఠ, పిట్లం. ఎర్ర భాస్కర్, పటేల్ గూడా అమీన్పూర్. మద్దూరి దుర్గయ్య, కాసాల. వాగుగడ్డ శ్రీనివాస్ రెడ్డి, దౌల్తాబాద్. చిన్నకృష్ణగౌడ్, గడిపెద్దాపూర్. పెడి శ్రీనివాస్, నర్సాపూర్. మద్దూరి దుర్గయ్య మల్లయ్య కాసాల. హసారీ శ్రీనివాస్ దౌల్తాబాద్ వీరందరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.

# ధర్మసేవ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## కలెక్టర్ అభిలాష అభినవ్




**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా కేజీబీవీ లలో ధర్మసేవ ట్రస్ట్ నిర్వహిస్తున్న ధీర వెల్నెస్ కార్యక్రమం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమా వేశ మందిరంలో జరిగిన సమావేశంలో జి ల్లాలోని ఆరు కేజీబీవీ లలో ధర్మసేవ ట్రస్ట్ నిర్వహించిన ధీర వెల్నెస్ కార్యక్రమాల సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మసేవ ట్రస్టు లాభాపేక్ష లేకుండా ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లాలోని 6 కేజీబీవీ విద్యాసంస్థల్లో విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగ, నీతి కథలు , ఆటలు, ఆర్ట్ అండ్ డ్రాయింగ్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరిగింది అన్నారు. జూన్ 26 రోజున ఇంటర్నేషనల్ డే డ్రగ్ అబ్యూస్ డే సందర్భంగా జిల్లాలోని డిగ్రీ కళాశాల లు, ఇంటర్మీడియట్ కళాశాలలో, అన్ని ఉన్నత పాఠశాలలో ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద మొత్తంలో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, 'డ్రగ్ ఫ్రీ నిర్మల్' గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని కళా జాతర బృందాలు గ్రామాలలో మత్తుపదార్థాల నిర్మూలనపై, మాదకద్రవ్యాల ద్వారా కలిగే అనర్థాలపై విశేష అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ధర్మసేవ ట్రస్ట్ ఈ అందించిన పరిజ్ఞానం భవిష్యత్తులో విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్ చార్జి విద్యాశాఖ అధికారి ఎం. పరమేశ్వర్, సమన్వయకర్త జి. లింబాద్రి, ధర్మసేవ మేనేజింగ్ ట్రస్టీ నిశాంత్ రెడ్డి, ధర్మసేవ ధీర ప్రోగ్రాం నిర్మల్ కోఆర్డినేటర్ ఎస్. స్రవంతి, డిసిఓ గీత , ఏసిఎంఓ శివాజీ, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలోని నెన్నెల మండలంలో ఎర్రవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలంలో కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ మహేంద్రనాథ్ కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షా కాలం రాబోతుందని, ఈ నేపథ్యంలో మండలంలోని ఎర్రవాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలోని జంగల్ పేటలోని కొత్తగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పథకం ఫలాలు అందే విధంగా జాబితా రూపకల్పనలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ ప్రాంతంలో అటవీ శాఖ అభ్యంతరం చెబుతున్న భూములను పరిశీలించి వాటికి సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జోగాపూర్, ఆవుడం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవేందర్రెడ్డి, ఎస్.ఐ., మండల పంచాయతీ అధికారి, ఎ.పి.ఓ., ఎ.పి.ఎం., ఆర్.ఐ., కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# కొండగట్టు సెక్యూరిటీ సిబ్బందికి సన్మానం

**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగిన పెద్ద జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే . ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, ఔట్సోర్సింగ్ పోలీస్ సిబ్బంది , సెక్యూరిటీ గార్డ్స్ సహాయ సహకారాలతో విజయవంతంగా ముగిశాయని ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు . బుధవారం సెక్యూరిటీ సిబ్బందిని, శాలువాలతో సత్కరించి మెమెంటోను , స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు .

# స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**కలంజ్యోతి, మంచిర్యాల :** స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాల ఎంపిక కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి కీర్తి రాజ్వారు ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర క్రీడా అకాడమీలో ప్రవేశం దరఖాస్తులు స్వీకరించడం కొరకు 1వ తేదీన సిద్దిపేటలోని వాలీబాల్ అకాడమీలో, 10వ తేదీన రాజన్న సిరిసిల్లలోని వాలీబాల్ అకాడమీలో, 10, 11 తేదీలలో ఓ.యు. క్యాంపస్లోని సైక్లింగ్ వెల్రిమ్లోని సైక్లింగ్ & రెజ్లింగ్ అకాడమీలో, హన్మకొండలోని రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్లో, 12వ తేదీన వనపర్తిలోని హాకీ అకాడమీ, ఖమ్మంలోని అథ్లెటిక్స్ అకాడమీ, 12, 13 తేదీలలో మహబూబ్నగర్ లోని వాలీబాల్ అకాడమీలో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు తమ జనన ధృవీకరణ పత్రం, స్పోర్ట్స్ సంబంధించిన జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ధృవపత్రాల నకలు ప్రతులతో సంబంధిత అకాడమీలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు 9963539234 నంబర్లో సంప్రదించాలని, అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఒకే ఇంట్లో పాముల పట్టివేత



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్ లోని ఓ ఇంట్లో ఆరడుగులకు పైగా పొడవున్న రెండు పెద్ద పాములను పట్టుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఎన్టీఆర్ మార్గ్ లోని ఒక ఇంట్లో రెండు పెద్ద పాములు కనిపించడంతో సదరు ఇంటి యజమాని భయంతో బయటకు పరుగు తీసారు. వెంటనే స్నేక్ క్యాచర్ షేక్ యాసిన్ కు సమాచారం అందించారు. కొంత సేపటికే అక్కడికి చేరుకున్న షేక్ యాసిన్ ఆ రెండు పాములను పట్టుకుని వాటిని సురక్షితంగా సమీపంలోని అడవిలో వదలి పెట్టాడు.